క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



డిచ్‌పల్లి: మండలంలోని వెస్లీనగర్ తండాకు చెందిన సుమారు 50 మంది యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్సీ, పార్టీ రూరల్ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. భూపతిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగివేసారిన యువకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నాయకులు డీసీసీ డెలిగేట్స్ ధర్మాగౌడ్, వాసు, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



నిజామాబాద్‌రూరల్: పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని నిజామాబాద్ రూరల్ ఎస్సై మహేష్ తెలిపారు. మండలంలోని ఆకుల కొండూర్ గ్రామంలో శనివారం పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా నాటిక ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పోలీస్‌కు ఎన్నో బంధాలు ఉంటాయని వాటన్నింటిని దాటి, పోలీసులు కర్తవ్యమే ధ్యేయం భావిస్తారన్నారు. అనంతరం పాటలు పాడి పోలీసు అమరువీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేకు మద్దతుగా తీర్మానం



ఇందల్వాయి: రూరల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కి మద్దతు తెలుపుతూ నల్లవెల్లి గ్రామానికి చెందిన యాదవ, మున్నూరుకాపు సంఘం సభ్యులు శనివారం ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈమేరకు వారు తీర్మాన పత్రాలను డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, సర్పంచ్ విజయ లక్ష్మి రెడ్డి, వైస్ ఎంపీపీ అంజయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌లకు అందజేశారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు చూసే బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు మద్దుతు తెలుపుతున్నారని మోహన్ అన్నారు.

లండన్‌లో టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ ప్రచారం



ఇందల్వాయి: లండన్ నగరంలో శనివారం టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ ఆధ్వర్యంలో ఆరు–నూరు కార్యక్రమం పేరు మీద ఆరు గ్యారంటీ పథకాలు, నూరు ఎమ్మెల్యే సీట్లు అంటు ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ నాయకుడు చింతలపల్లి కళ్యాణ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని చర్చించినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాల పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు గంప వేణుగోపాల్, సుధాకర్‌గౌడ్, రాకేష్, శ్రీధర్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, అజయ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్‌లో మేరీ మాటీ- మేరా దేశ్



మోపాల్: మండలకేంద్రంలో శనివారం మండల పరిషత్ అధికారులు 'మేరీ మాటీ–మేరా దేశ్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో లింగం నాయక్ మాట్లాడుతూ..కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేసినట్లు తెలిపారు. అనంతరం మండలంలోని 21 జీపీల నుంచి తీసుకువచ్చిన మట్టిని ఎంపీడీవోకు అందజేశారు. ఎంపీవో ఇక్బాల్,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ,ఐకేపీ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.
సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో మేరీ మాటి- మేరా దేశ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, టైపిస్ట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు ముఖ్దం, శివకుమార్, కారోబార్లు పాల్గొన్నారు.





బర్ధిపూర్‌లోని తిరుమల నర్సింగ్ కాలేజీలో బతుకమ్మకు హారతి ఇస్తున్న విద్యార్థినులు.. సుద్దపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పెద్దవాల్గోట్ గ్రామంలో..



పడకల్ గ్రామంలో..

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..



నగరంలోని నాందేవ్‌వాడలో..



తిర్మన్‌పల్లి గ్రామంలో..



చంద్రాయన్‌పల్లి గ్రామంలో..

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా కొనసాగాయి. ఈసందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వేళ బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మా ఉయ్యాలో.. అంటూ మహిళలు, యువతులు పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



నగరంలోని గాయత్రినగర్‌లో..



పద్మానగర్‌లో



బోర్గాం(పి) గ్రామంలో బతుకమ్మతో చిన్నారి



బర్ధిపూర్‌లో బతుకమ్మలతో చిన్నారులు



ఇందల్వాయి జెడ్పీటీసీ సుమనరెడ్డి



దుర్గామాత బతుకమ్మతో యువతి



నగరంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



బోర్గాంలో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు





బోర్గాం గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మల్లారం గ్రామంలో..

బీఆర్‌ఎస్ గెలుపును ఆపలేరు!

నిజామాబాద్‌రూరల్: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం మండలంలోని సారంగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు బాజిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తు సుపరిపాలన అందిస్తున్నరన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై స్వచ్ఛదంగా పార్టీలో చేరుతున్నారన్నారు. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, నాయకులు మధుకర్‌రావు, స్వామి,అక్బర్‌ఖాన్ పాల్గొన్నారు.



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

దుర్గమ్మా.. సల్లంగ సూడమ్మా..





ధర్మారం(బి)లో హోమం నిర్వహిస్తున్న పండితులు.. కంజర్ గ్రామంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లోని అమ్మవారి మండపాల్లో శనివారం కుంకుమార్చనలు, అన్నదానాలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. చిన్నారులు, యువతీయువకులు, మహిళలు దాండియాతో సందడి చేశారు. సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో అమ్మవారి పల్లకీ సేవ కనుల పండువగా నిర్వహించారు. సుహాసినులు బోనాలు, మంగళ హారతులతో అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. నిజామాబాద్‌రూరల్ మండలంలోని పాంగ్రా గ్రామ పరిధిలోగల బ్యాంక్ కాలనీలో, నగరశివారులోని ఈస్ట్ బ్యాంక్ కాలనీలో కొలువుదీరిన దుర్గాదేవికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, నుడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ అనుష ప్రేమ్‌దాస్ నాయక్, అశోక్, మధుకర్ రావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.నగరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వివిధ రకాల పండ్లతో అలంకరించారు. నగరంలో నాందేవ్‌వాడలో సంతోషిమాత సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి విచ్చేసిన నిజామాబాద్ అర్బన్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు.



కన్యకాపరమేశ్వరి ఆలయంలో బహుమతి అందుకుంటున్న ఇందూరు రాణి



ఈస్ట్ బ్యాంక్‌కాలనీలో యజ్ఞం





ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న సేవా సమితి సభ్యులు.. వివిధ రకాల పండ్లతో అమ్మవారికి అలంకరణ

25న దసరా ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్ సిటీ: నగరంలో ఈ నెలా 25న ఇందూరు యజ్ఞ సమితి నిజామాబాద్, వ్యాసపురి కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ బాసర, హోటల్ నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ నిజామాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో దసరా ఆత్మీయ సమ్మేళనం(అలాయ్‌బలాయ్) నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకుడు మూడ నాగభూషణం గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న కవులు, ప్రముఖులకు ఇందూరు అణిముత్యాలు పురస్కారాలను మూడ నాగభూషణం గుప్తా జీవన సాఫల్య ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం జీవన సాఫల్య పురస్కారం ప్రసిద్ధ చరిత్రకారులు కందకుర్తి యాదవరావు, ప్రతిభా పురస్కారం తొలి తెలంగాణ భాషా కవి పంచరెడ్డి లక్ష్మన్, ప్రముఖ ఇంద్రజాలికుడు వేదాంతం రంగనాథ్, ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు రాకేశ్ వైద్య, సీనియర్ జర్నలిస్ట్ చింతల గంగాదాస్, సీనియర్ గ్రంథాలయ నిర్వాహకుడు చెన్న శంకర్‌లకు పురస్కారాలు అందజేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్ లింబాద్రి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

నగరంలో వైద్య శిబిరం



నిజామాబాద్ సిటీ: నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో శనివారం కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురికి షుగర్, బీపీ, ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అలాగే కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో అందుతున్న సేవల గురించి ప్రజలకు వివరించారు. బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దాడిని ఖండించాలి

ఖలీల్‌వాడి: అమెరికా అండతో గాజాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పేర్కొన్నారు. ఈమేరకు నగరంలో శనివారం వారు ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు వేల్పూర్ భూమయ్య, జెల్లా మురళి, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, మోహన్, సాయినాథ్, భారతి, మల్లేష్ పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

నిజామాబాద్‌అర్బన్: ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీలో ఇటీవల ఓ విద్యార్థినిపై లైంగిక దాడులకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం నగరంలో నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. మహేష్, విశాల్, దీపిక, గంగ ప్రసాద్, రాహుల్, కార్తీక్, ఆజాద్, దుర్గా, శైలజ, సాయి పాల్గొన్నారు.

డీఈవోకు వినతి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వం విద్యార్థుల అల్పాహారానికి రూ.25 చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డీఈవో దుర్గాప్రసాద్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. కార్మికులకు కనీస వేతనం, మెనూ చార్జీలు పెంచకుండా కార్మికుల ఇంటి నుంచి డబ్బులు తెచ్చి విద్యార్థులకు వండి పెట్టమనడం దుర్మార్గమని అన్నారు. అల్పాహారానికి రూ. 25 చెల్లించాలని కోరారు.

నియామకం



శ్యామ్‌కుమార్

నిజామాబాద్‌నాగారం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆలే శ్యామ్ కుమార్ నియమితులయ్యారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఆయనకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్, రాష్ట్ర నాయకులు పోతన్కర్ లక్ష్మీ నారాయణ నియామక పత్రం అందజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,900	వెండి (కిలో)	77,500
22 క్యారెట్స్	57,812	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	25	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
జిర్నికాయ	60	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భగవంత్ కేసరి(తెలుగు)-10.25,1.20, 4.15,7.20,10.30
స్క్రీన్-2	లియో(తెలుగు)-10.05,4.25, 10.40 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.05, 7.30
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 9.55, 4.20,10.45 లియో(తెలుగు)-1.15,7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	లియో(తెలుగు)-11.55,3.20, 6.45, 10.10
స్క్రీన్-2	భగవంత్ కేసరి(తెలుగు) - 12.25,3.35,7.00,10.25
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-11.10,6.10 భగవంత్ కేసరి(తెలుగు)-2.45 యారియన్-2(హిందీ)-9.45
స్క్రీన్-4	యారియన్-2(హిందీ)-3.25 గణపతి(హిందీ)-6.35 లియో(తెలుగు)-9.30
దేవి	టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్	గణపతి(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	లియో(తెలుగు)